# ఏం మగాడు!

చింతా రాంబాబు



భోజనం పూర్తిచేసుకొని హోటల్లో నుండి బయటపడ్డాను.

లైట్లకాంతిలో సిటీ నిజంగానే 'మనదేంతో అందమైన నగరం'లా మెరిసిపోతోంది.

టైము రాత్రి తొమ్మిది దాటింది.

సరిగ్గా ఈ రోజుకి రాధ పుట్టింటికెళ్ళి ఇరవై రోజులైంది. రావటానికి ఇంకో పది రోజులు పడుతుంది.

నిన్నటి నుండి వెధవ ఆలోచనలతో ఒళ్ళు వేడెక్కిపోయి ఉంది. ఆమె వచ్చేవరకూ దాదాపు వారంరోజుల నుండి తనని పట్టి వేధిస్తున్న కోరికని దాచుకోవడం తనవల్ల అయ్యే పని కాదని తేలిపోయింది.

ఎంత వద్దనుకొన్నా ఆ అనుభవం కోసం మనసు తహతహలాడిపోతోంది.

ఒక నెల్లాళ్ళు భార్య దూరంగా ఉన్నంత మాత్రాన దిగజారిపోవాల్సిందేనా! తనింత బలహీనుడని ఇప్పటివరకూ తెలియదు.

తనలాంటి వాళ్ళని చూసే అని ఉంటారు- అవివాహిత బ్రహ్మచారినైనా నమ్మవచ్చుకాని పెళ్ళయినవాడ్ని అసలు నమ్మకూడదని.

ఆ 'అవకాశం' వస్తేచాలు వదలకూడదని చూస్తున్నాడు.

కొత్త వస్తువన్న ఆడది కనిపిస్తేచాలు ఆవురావురుమంటూ చూస్తున్నాడు. ఆ బట్టల వెనక ఉన్న ఒళ్ళు గురించి ఆలోచిస్తున్నాడు.

నిజం చెప్పాలంటే పెళ్ళయ్యేవరకూ తనకు స్త్రీ స్పర్శే తెలియదు. కావాలని ఎప్పుడూ కోరుకోలేదు కూడా. చాలా నిగ్రహంగా నిజాయితీగా ఉన్నాడు.

ఇప్పుడే– పెళ్ళయి మూడేళ్ళ కొడుకుని పెట్టుకొని ఇలా ఆలోచిస్తున్నాడు.

నానిగాడు పుట్టినప్పుడు నాలుగునెల్లు భార్య దూరంగా ఉన్నప్పుడు కూడా తనీ అర్థంకాని అవస్థకి గురికాలేదు.

ఇప్పుడే ఇలా తయారయ్యాడు.

దిక్కుతోచనివాడిలా మెల్లిగా అడుగులు వెయ్యసాగాను.

చలికాలంలో మామూలుగానే హైద్రాబాద్లో చలి ఎక్కువ. ఈసారి మరీ ఎక్కువగా ఉండనిపించింది.

చలికి చేతులు రెండూ పాంటుజేబుల్లోకి తోసి నడవసాగాను.

అగ్నికి ఆజ్యం తోడైనట్లు రోడ్డుకిరువైపులా అర్థనగ్నంగానూ, పూర్తి నగ్నంగాను ఉన్న పెద్ద పెద్ద సినిమా కటౌట్స్, వాల్ పోస్టర్లు నన్ను ఇంకాస్త వేడెక్కిస్తున్నాయి.

హైద్రాబాద్లో ఇలాంటి దృశ్యాలు కొత్త

ఎక్కువనే చెప్పాలి.

చూసేవాళ్ళ మతులు పోగొట్టి వెళ్ళి ఆ తాలూకా సినిమాహాల్లో కూర్చొనే వరకూ ఊరుకోవు.

వాల్‌పోస్టర్‌లో ఓ అమ్మాయి బొమ్మ చూడగానే సడన్‌గా వైదేహి గుర్తుకొచ్చింది.

వైదేహి ఎవరో కాదు. నా భార్య చిన్ననాటి స్నేహితురాలు.

ఉద్యోగరీత్యా ఆమె ఇక్కడకు రావడంతో ఆ స్నేహం మరింత వృద్ధిచెందింది.

రాకపోకలు కూడా ఎక్కువయ్యాయి.

ఆమె ఇంటికి వచ్చినప్పుడు భోంచేస్తేనే కాని వెళ్ళనిచ్చేదికాదు నా భార్య.

అలాగే రాధ ఆమె ఇంటికి వెళ్ళినప్పుడు తల్లో పూలో, చేతిలో పళ్ళో ఏమీ లేకుండా మాత్రం ఇంటికి వచ్చేది కాదు.

ఇలా వాళ్ళది ఇచ్చిపుచ్చుకొనే స్నేహంగా కూడా చెప్పుకోవచ్చు.

కాకపోతే వైదేహికి ఇరవై ఆరేళ్ల వచ్చినా ఇంకా పెళ్ళి కాలేదు.

ఇంకా చేసుకోపోవచ్చునని చెప్తూఉంటుంది భార్య.

తాళికట్టించుకొని ఓ మగవాడి చెప్పుచేతల్లో బతికే మనస్తత్వం కాదట ఆమెది.

కాకపోతే ఆమె క్యారెక్టరు మీద కొన్ని వదంతులు మాత్రం ఉన్నాయి.

మా ఆవిడ కాదని బుకాయిస్తుంది. ఆమె గురించి తప్పుగా మాట్లాడితే కస్సున లేస్తుంది ఈగ వాలనియ్యదు.

తనకు మాత్రం రూఢీగా తెలుసు ఆమె అలాంటిదేనని! ప్రస్తుతం వాళ్ళ బాస్‌తో ఆమెకు గట్టి సంబంధాలే ఏర్పడ్డాయి.

'బావగారు' అంటూ తనతో చనువుగానే ఉంటుంది. అడిగితే కాదనకపోవచ్చు!

చివరికి ఆమె దగ్గరికే వెళ్ళటానికి నిర్ణయించుకొని ఆటోని కేకేసి ఎక్కికూర్చున్నాడు.

కూర్చున్నాడేకాని ఈ సంగతి రాధకి తెలిస్తే ఎలా అని మనసు పీకుతూనే ఉంది.



## నా అందం

నేను అందంగా వున్నానో లేదో నాకు తెలీదు. కానీ వున్నాననుకుంటాను మరి చాలామంది అంటారుగా ఆమాట. అందుకే అందంగా వున్నాననుకుంటున్నాను. లేకపోతే సినిమాల్లోకి ఎలా వస్తాను. నాకు మాధురీదీక్షిత్ చూస్తుంటే ఇష్టం. రేఖ, మధుబాలలంటే చెప్పరాని అభిమానం. నేను నా ముఖాన్ని క్లీన్‌గా, నీట్‌గా వుంచి, రోజుకి చాలా సార్లు కడుగుతాను. మంచినీళ్ళతోనే సుమండోయ్! తన ముఖం గురించి అందం గురించి చెబుతోంది శిల్ప.

లక్ష్మి

తను చెప్పదు. చెప్పకుండా వైదేహిని మేనేజ్ చేస్తాడు. ఇంకెలా తెలుస్తుంది? పోనీ ఎవరన్నా చెప్పటానికి ఇదేమన్నా నల్గురూ కలిసి చేసేపనా?

మనసుని జోకొట్టాడు.

పదినిముషాల్లో ఆటో వైదేహి ఇంటి ముందు ఆగింది.

గుమ్మంలో నన్ను చూడగానే "రండి బావగారు, రండి" అని వెంటనే 'వేళకాని వేళ వచ్చారు! ఏమిటి విశేషం' కాస్త ఆశ్చర్యంగానే అడిగింది.

పెళ్ళికాని ఓ ఆడపిల్ల గదికి రాత్రిపూట వస్తే ఆశ్చర్యంగా ఉండదూ! అందులోను తనంతట తానుగా రావటం ఇదే మొదటిసారి.

ఆమె అడిగిన దానికి సమాధానంగా "ఉత్తినే చూసిపోదామని" అనేసి కుర్చీలో కూర్చున్నాను.

"ఏమిటి బావగారికి నామీద ఈ అకారణ దయ!" నవ్వింది.

తను వచ్చిన కారణంవేరు. ఆమెతో ఫ్రీగా మాట్లాడాలంటే కాస్త కష్టంగానే వుంది.

సర్లే కానీ, ఇంతకీ రాధ అమ్మగారికెలా ఉంది? దాని దగ్గర్నుండి మళ్ళీ ఏమన్నా లెటర్ వచ్చిందా?

"పర్వాలేదు. లేచి తిరగటానికి ఇంకా పది రోజులు పడుతుందట. రాధ అప్పుడే వస్తానని రాసింది."

"అయితే ఇంకో పదిరోజులు బావగారికి ఈ వంటరి బాధ తప్పదన్న మాట."

"బాధెందుకు?"

"పెళ్ళయి, పెళ్ళాం ఇరవయిరోజుల నుండి దూరంగా ఉంటే బాధలే ఉండవా!" కొంటెగా నవ్వింది.

ఓహ్! ఈమాత్రం చనువు చూపిస్తేచాలు తనవని తేలికయిపోతూంది. మనసు కాస్త తేలికపడింది.

"భోజనం సంగతి మాటేమిటి?" అడిగింది.

హోటల్లో చేస్తున్నానని చెప్పాను.

"మరి ఇప్పుడు మీ భోజనం అయిందా? లేదా?"

సమాధానం చెప్పటానికి ఆలోచించాల్సి వచ్చింది. చేశానంటే ఓ అయిదు పది నిముషాల్లో వెళ్ళిపోవల్సి ఉంటుంది. లేదంటే, తప్పనిసరిగా తినమంటుంది. కాసేపు కూర్చోటానికి అవకాశం వుంటుంది.

"ఏమిటి బావగారు! ఆలోచిస్తున్నారు. చెయ్యలేదు కదూ?" వెంటనే లేదన్నట్లుగా తలూపేశాను.

"మీ మొహమాటం నాకు తెలుసు. రాధ చెప్పిందిగా! ఈ రాత్రికి మీ భోజనం ఇక్కడే ఓ.కే!"

ఈ మాట ఇదివరలో ఒకటిరెండుసార్లు




వచ్చినపుడు అంది. కాని, చెయ్యలేదు. ఈ రోజు అవసరం కొద్దీ అడిగించుకొని మరీ తింటున్నాడు.

నా మౌనాన్ని చూసి "ఒకే ఇద్దరికీ వంట చేసేస్తున్నాను."

"పది కావస్తూంటే ఇంకా వంటేకాలేదా?" ఆశ్చర్యంగా అడిగాను.

"నేను ఇప్పుడే వచ్చాను బావగారు! మా ఫ్రెండ్, నేను ఫస్ట్‌షో సినిమాకెళ్ళాం. దాన్ని ఇంటిదగ్గర దింపి వచ్చేసరికి ఈ టైమైంది. ఎంతలోకి, పదినిమిషాల్లో వంటయిపోతోంది. ఈ లోపల మీరీ పత్రికలవని పట్టండి" అంటూ నాల్గయిదు పత్రికలు నాముందు పాడేసింది.

అవి తిరగేస్తూ కూర్చొన్నాను.

వైదేహి జీతమెంతో తెలియదుకానీ. ఇంటి అద్దెమాత్రం అయిదారు వందలకి తక్కువ వుండదు. రెండు గదులు. కిచెన్‌రూం. మళ్ళీ అన్ని సౌకర్యాలు లోపలే అమర్చున్నాయి.

పత్రిక తిరగెయ్యడం మాని నాకోర్కెని ఆమెకేవిధంగా తెలియచెయ్యాలని ఆలోచించసాగాను.

అరగంట గడిచినా నా ఆలోచనలు ఒక కొలిక్కి రాలేదు.

అంతలోనే "ఏం బావగారు! ఆ పత్రికలు ఏంపాపం చేసుకొన్నాయి? చదవటం అటుంచి కనీసం చూడటం కూడా మానేసి కూర్చొన్నారు?" అంటూ వచ్చింది వైదేహి.

ఏం మాట్లాడతాడు. అసలు నూడే లేదు. తను వచ్చిన సంగతి తెలియక ఆమె మామూలుగా మాట్లాడేస్తుంది.

"భోజనం రడీ అయిపోయింది బావగారు! ఒక పావుగంట ఆగితే ఇద్దరం చేసేద్దాం!"

"తొందరేం లేదు." అన్నాను.

"సినిమా హాల్లో కూర్చోవడంవల్ల చెమట పట్టి వళ్ళంతా చాలా చిరాగ్గా ఉంది. ఒక పది నిమిషాల్లో స్నానంచేసి వస్తాను బావగారు" అంది బీరువాలోంచి బట్టలు తీసుకుంటూ.

"ఇంత చలిలో ఇప్పుడు స్నానమా?"

"చేసేది వేడినీళ్ళు. ఇంకా చలేమిటి" అంది టవల్ తీసి భుజాన వేసుకొంటూ.

నేను ఇంకేమీ మాట్లాడలేదు.

"వట్టే కాని, కనీసం టివిఅన్నా చూస్తారా? అదీ చూడరా" అంటూ సమాధానం కోసం చూడకుండా టి వి ఆన్‌చేసి, పక్కనేవున్న ఎటాచ్‌డ్ బాత్‌రూంలోకి నడిచింది.

నా దృష్టి టి వి పైన ఉన్నా మనసు మాత్రం లోపల స్నానం చేస్తున్న వైదేహి మీదే వుంది.

వంటిమీద వున్న దుస్తులు ఒక్కొక్కటి ఊడదీసి పక్కన పెడుతున్న దృశ్యమే కళ్ళ



## జూహీ ముద్దు

అమ్మో! అంతమంది యూనిట్ వాళ్ళంతా చూస్తుంటే అమీర్‌ఖాన్‌ని ముద్దుపెట్టుకోవాల్సి వచ్చినపుడు వళ్ళు కంపరమెత్తిపోయింది. నా గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. వళ్ళంతా ఒకటే చెమటలు. సన్నివేశంలో పాల్గొనే ముందు మన్సూర్‌ఖాన్ కూడా అడిగారు మీ కసలు ముద్దుపెట్టుకోవడం వచ్చా? అని. నాకు ముద్దుపెట్టుకోవటం రాదని కాదు. అంతమంది చూస్తున్నపుడు పెట్టుకోవటం ఖాతరే. చాలా ఇబ్బంది పడిపోయాను. ఖయామత్‌సే ఖయామత్ తక్ ముద్దు సన్నివేశాన్ని గురించి అంటుంది జూహీచావ్లా.

— అశీ

ముందు మెదల్తోంది.

ఎప్పుడూ గమనించలేదు? కాని వైదేహి చామనఛాయతో మంచి సౌష్టవంగా పొందికగా వుంటుంది.

చాలా సెక్సీఫిగర్.

ఇంతక్రితం బాత్‌రూంలోకి వెళ్తున్నప్పుడు వెనుకనుండి చూశాడు. నడిచి వెళుతుంటే లయబద్ధంగా కదులుతున్న ఆమె పిరుదులనుండి చూపులు తిప్పుకోలేకపోయాడు.

బాత్‌రూంలో నుండి నీళ్ళు కింద పడ్తున్న శబ్దం.

నగ్నంగా వున్న వైదేహి శరీరంమీద నుండి జాలువారే నీటిబిందువుల్లో తానొక నీటిబిందువునైతే ఎంత బాగుండునవిపించింది.

ఆమె నగ్నత్వం చూడకపోయినా ఆలోచనతో వళ్ళు మాత్రం వేడెక్కిపోయింది.

బాత్‌రూంలో నుండి ఏ టవలో చుట్టుకుని బయటకి వస్తుందేమోనని ఎదురుచూసిన నాకు నిరాశే మిగిలింది. లోపలే చీర, జాకెట్ వేసుకొని మరీ బయటికొచ్చింది.

ఇద్దరం భోజనాలు పూర్తిచేసేసరికి టైం పదకొండు అయింది.

అది చూసి వైదేహి "ఇంకా ఇంతరాత్రి ఇంటికేం వెళతారు? ఇక్కడే పడుకొని రేపు ఆఫీసుకి ఇటునుండి ఇటే వెళుదురుగాని" అంది మర్యాదకోసం.

అమ్మయ్యా! ఇదేమాట కోసం ఎదురు చూస్తున్నాడు. మారుమాట్లాడకుండా అంగీకారంగా తలఊపాను.

భోజనానికి ముందు వైదేహి కట్టుకోమని లుంగీ ఇచ్చినప్పుడు అదెందుకుందని నేను అడగలేదు. ఆమె చెప్పలేదు. బంధువులు వచ్చిపోతూ ఉంటారు కాబట్టి వాళ్ళకోసం ఒక స్పేర్ ఉంచివుంటుందని సరిపెట్టుకున్నాను.

వెంటనే పడుకోకుండా వైదేహి రెండు మూడు మాగ్‌జైన్స్ ముందేసుకొని కూర్చుంద.

నేను కూడ ఒక మాగ్‌జైన్ తీసుకున్నాను.

బయట చలికి పైన తిరుగుతున్న ఫ్యాన్ గాలి కూడా తోడై వంట్లో వణుకుపుట్టిస్తుంది.

ఎలా ప్రొసీడ్ అవ్వాలన్నదే నాకు తెగని సమస్య అయికూర్చుంది.

వైదేహి కాలుమీద కాలువేసి ఒక కాలు మడిచి కూర్చోవడంతో చీర మోకాలివరకూ వెళ్ళి మోకాలికింద భాగం నగ్నంగా కనిపిస్తుంది.

పత్రిక చూడటం మానేసి బలంగా నున్నగా మెరిసిపోతున్న ఆ కాలి అందాన్ని చూడసాగాను.

ఎందుకనో ఒక్కసారి పత్రికలో నుండి తలెత్తిన వైదేహికి నా చూపులు దొరికిపోయాయి.

ఏమనుకొందో ఏమోకాని సర్దుకు కూర్చుంది.

అయిదు నిమిషాలు గడిచిపోయాయి.

ఏమైందో ఒక్కసారి కరెంటు పోయింది.

లోపలంతా చీకటి. ఏదెక్కడ ఉందో కూడా తెలియడంలేదు.

కాండిల్ వెలిగిద్దామని లేచి వస్తున్న ఆమె కాలుకి ఏదో అడ్డుపడడంతో వచ్చి నా వళ్ళో పడింది.

అంతే! నా చేతులు రెండూ ఆమెను చుట్టేశాయి?

"ఏమిటిది బావగారు" ఆశ్చర్యంతోకూడిన మాటలు ఆమె నోటినుండి వెలువడ్డాయి.

చీకటిలో ఆమె మొహం కనిపించడంలేదు కాని కన్పించి వుంటే అంత ఆశ్చర్యాన్ని ఆమె మొహంలో ఎవరూ ఎప్పుడూ చూసి వుండరు.

"కాదనకు వైదేహి ప్లీజ్" అన్నాను చేతులు ఇంకాస్త బిగిస్తూ.

మెత్తగా తగులుతుంది ఆమె శరీరం.

"ముందు చేతులు తియ్యండి" అంది వదిలించుకునే ప్రయత్నంలో.

"ఉహు" అన్నాను. ఎలా అన్నానో నాకే

తెలియదు.

"ఛీఛీ ఏమిటిది బాపగారు అసలు మీరు మీరేనా"

"అవును నేను నేనే"

వెధవ కరెంటు వెంటనే వచ్చేసింది.

అయినా తెగించాను కాబట్టి పట్టు విడువ లేదు.

లైటు కాంతిలో ఆమె శరీరం మరింత రెచ్చగొడుతుంది.

"రాధకి మీ మీద, మీ నిజాయితీ మీద చాలా గట్టి నమ్మకం. అలాంటిదాన్ని మోసం చేయడం మీకు—నాకూ మంచిదేనా క్షణం ఆలోచించండి"

"నాకెవరి సర్టిఫికెట్లు అవసరంలేదు వైదేహీ. నా కోరిక తీరాలి" తమకంగా అన్నాను.

"అయినా...."

ఇంకా నేను ఆమెకు మాట్లాడే అవకాశం ఇవ్వదల్చుకోలేదు.

""ఆవిడ్ని నేను చూసుకుంటాను. ఈ ఒక్కసారికి కాదనకు ప్లీజ్" అన్నాను ఆమెను ఆక్రమించుకునే ప్రయత్నంలో.

"అదికాదు బాపగారు! ఇలాంటి విషయాలలో అది చాలా కఠినమైన మనిషి. తెల్సిందంటే మిమ్మల్ని, నన్ను కూడా పాతి పాతర వేస్తుంది"

వెంటనే నాకు ఒకనాటి సంఘటన తళుక్కున మనసులో మెదిలింది.

పక్కింటి ఆయన పరాయి ఆడవాళ్ళతో తిరుగుతున్నాడని తెలిసి వాడు నాకు మొగుడై ఉండాల్సింది చెప్పేదాన్ని కోపంగా అంది.

"ఏం చేసేదానివి?" తెలియక మామూలుగా అడిగాడు తను.

ముప్పతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్ళు తాగించటం అనే మాట ఎప్పుడయినా విన్నారా? ప్రశ్నించింది.

"విన్నా" నన్నాను.

"అదే చేస్తాను" అంది.

"అదే ఎలా?" ఎరక్కపోయి రెట్టించాడు

"ఏం అంత సరదా పడుతున్నారు· అయితే వినండి."

నెంబర్‌వన్ ఇరుపక్షాల బంధువుల్ని పిలిపించి అందరి మధ్య నిలబెట్టి గడ్డి పెట్టిస్తాను. నెంబర్‌టూ పొద్దుటే స్నానానికి బాత్‌రూంలో పెట్టుకునే నీళ్ళ బకెట్ దగ్గర్నుండి రాత్రి పడుకునే ముందు మంచంమీద వేసుకొనే దుప్పటిసైతం వాడు వేసుకోవాల్సిందే. నెంబర్‌త్రీ కనీసం నాకాలి వేలి గోరుసైతం వాణ్ని తాకనివ్వను. నెంబర్ ఫోర్....తీవ్రంగా ఉందామె కంఠం— అయినా మీకెందుకీ ప్రశ్నలు? అలాంటి ఉద్దేశం ఏమన్నా ఉందా—?

కంగారు పడ్డాడు. అబ్బే! ఊరికే అడుగుతున్నాను.

ఏమో. నమ్మటానికి వీల్లేదు. అయినా మీ మగవాళ్ళకిదేం పాడు బుద్ధండీ? కట్టుకున్న పెళ్ళాం దగ్గర లేనిది పరాయి ఆడవాళ్ళ దగ్గర ఉన్నదేమిటో అర్థమయి చావదు. మీకేమన్నా తెలిస్తే చెప్పండి.

"నాకేం తెలుసు" అన్నాడు. నిజంగానే తెలియదు.

అయినా సందర్భం వచ్చింది కాబట్టి చెప్తున్నాను. మీరెప్పుడయినా అలాంటి కక్కుర్తి పనులు చేసినట్టు తెల్సిందో, రోజూ రాత్రులు మీ కాళ్ళు రెండూ నా వళ్ళో పడేసి పత్తించుకొంటారుగా! ఇంకా రోజూ రాత్రులు వెళ్ళి వాళ్ళతో పత్తించుకోవాల్సిందే ....

అంతే! ఇక్కడ వైదేహిని చుట్టిన నా చేతులు రెండూ కిందికి వాలిపోయాయి.

"సారి వైదేహీ!" అన్నాను. ఆమెకు దూరంగా జరుగుతూ.

"నో ప్రాబ్లమ్ బాపగారు! టేకిట్ ఈజీ" అంది.

అయినా మనసుని వరిపెట్టుకోలేక క్షమించు వైదేహీ. తొందర పడ్డాను మళ్ళీ అన్నాను.

చెప్పానుగా బాపగారు? టేకిట్ ఈజీ అని. నేను కాదంటే ఎవ్‌రీస్తు బజారుదాని దగ్గరకయినా వెళ్ళిపోయే ఉన్మాదంలో కన్పించారు. ఆ క్షణంలో. అందుకే ఇంకా గట్టిగా ప్రతిఘటించలేకపోయాను. జరిగింది ఇద్దరం మర్చిపోదాం. ఓకే!

ఆమె ఎలాంటిదయినా మనసులోనే ఆమెకు అంజలి ఘటించి బట్టలేసుకొని బయటకి వచ్చేశాను.

ఆ తర్వాత రాధ వచ్చాక ఓరాత్రి ఆమె మూడ్ చూసుకొని చేసిన నిర్వాకమంతా చెప్పేశాను.

ఆ చెప్పటంలో తనెంత మంచివాడో వర్ణించుకొని మరీ చెప్పాడు. అంతేకాని ఆమెకు భయపడి వచ్చానని మాత్రం చెప్పలేదు.

అంతావిని మీరేం మగాడండీ! కావులించుకోవడం వరకూ వెళ్ళి వెనక్కి వచ్చింది మీరు తప్పించి ఇంకేమగాడైనా ఉంటాడండీ! అంది.


నాకు నోటమాట రాలేదు.

రేపు మా ఫ్రెండ్స్ అందరి దగ్గర అది మీమీద ఎలాంటి అపవాదు వేస్తుందో ఏమో! నా పరువేం కానండీ?

ఈసారి నాకు పూర్తిగా మతిపోయింది. ●




amar®
ELECTRONIC GAS LIGHTERS




* పిజ్జో టెక్నాలజీ
* 2ఏళ్ళ గ్యారంటీ
* జర్మన్ సాంకేతిక పరిజ్ఞానం.
* మహావీర్ డీలర్లు అందరివద్ద లభించును

అధిక శ్రేణిలోవున్న గాస్‌లైటర్లు మీకిష్టమైన వివిధ రంగులలో వున్నాయి.

ఆం.ప్ర.లో మార్కెట్‌చేయువారు:
Mahavir Enterprises
కింగ్‌కోఠిరోడ్ హైదరాబాదు-500 001
ఫోన్: 231198, 237876, 241005